# నినాదం

గురువారం 14 మే 2026

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

-తహశీల్దార్ జ్యోతి



**గద్వాల ప్రతినిధి మే 13 (నినాదం)**

జోగులంబ గద్వాల జిల్లా అయిజ.. ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు డూప్లికేట్ సర్టిఫికెట్లు, రబ్బర్ స్టాంపులు తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని అయిజ తహశీల్దార్ జ్యోతి ప్రింటింగ్ ప్రెస్ యజమానులను హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని పలు ప్రింటింగ్ ప్రెస్ లు, నెట్ సెంటర్లు, ఆన్లైన్ సర్వీస్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా అనర్హులు లబ్ధి పొందేందుకు పెళ్లి పత్రికలు ముద్రిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. అలాగే అధికారుల సంతకాలు ఫోర్జరీ చేస్తూ నకిలీ రబ్బర్ స్టాంపులు తయారు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. నెట్ సెంటర్, ఆన్లైన్ సర్వీస్ కేంద్రాల నిర్వాహకులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు ఉంటాయన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా ఆదేశంతో తనిఖీలు నిర్వహించామని చెప్పారు. ఆమె వెంట ఆర్ఐ రజినీకాంత్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది జ్యోతి, నరసింహ

## దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి, మే 13 (నినాదం):**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని చీ= మినీ స్టేడియంలో విద్యావరోత్సవాల్లో భాగంగా దివ్యాంగా విద్యార్థులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఉపకరణాలను, కిట్లను పంపిణీ చేశారు. త్వరలో దివ్యాంగుల కోసం పెద్ద ఎత్తున క్యాంప్ ఏర్పాటు చేసేదిశగా కృషి చేస్తానని తెలిపారు. అలాగే దివ్యాంగ పిల్లల పోషణ లో తల్లి తల్లిదండ్రుల పాత్ర గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ భోజన్న, స్థానిక కౌన్సిలర్ గంజి రాజు, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, నారాయణ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు జింక సూరి, శ్రీరామోజీ నరేష్, అర్జున్, శశాంక్, సాత్విక్, తో పాటు పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన బిజెఎల్‌పి నేత మహేశ్వర్ రెడ్డి:



**నిర్మల్ ప్రతినిధి,సారంగాపూర్: మే 13 (నినాదం) :**

సారంగాపూర్ మండలానికి చెందిన 208 లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కులను మండల కేంద్రంలోనీ రైతువేదిక భవనంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. పెళ్లైన ఆడబిడ్డలకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామంటూ బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని అన్నారు. రైతులు, రైతు కూలీలు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు ఇలా అందరినీ మోసం చేసి అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరేష్, మండల బీజేపీ సీనియర్ నాయకులు, గ్రామాల సర్పంచ్ లు, తదితరులు

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు బాధ్యతగా ముందుకు రావాలి




**నిర్మల్ ప్రతినిధి, మే 13 (నినాదం):**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రజాప్రతినిధుల సమిష్టి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి గ్రామం, వార్డులోని పాఠశాలలను తరచూ సందర్శిస్తూ మౌలిక సదుపాయాలు, బోధన ప్రమాణాలు, విద్యార్థుల హాజరు వంటి అంశాలను పర్యవేక్షించాలని సూచించారు. పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజాప్రతినిధులు విద్యార్థులతో కలిసి భోజనం చేయడం ద్వారా ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతలు విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తాయని, అలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో జిల్లా పురోగతి సాధించడం సంతోషకరమని పేర్కొంటూ, భవిష్యత్తులో నిర్మల్ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. అనంతరం జిల్లా అధికారులు కలెక్టర్ భవేశ్ మిశ్రాను శాలువాతో సన్మానించారు.

# పెళ్లి పేరుతో వల.. బంగారంతో జంప్

### -వితంతువులే టార్గెట్ బినిందితుడిని పట్టుకున్న హాజీపూర్ పోలీసులు



**మంచిర్యాల, మే 13(నినాదం):** మ్యాట్రిమోనీ వెబ్సైట్ ద్వారా వితంతువులకు వలవేసి బంగారు ఆభరణాలతో ఉడయించిన నిందితుడిని హాజీపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా కు చెందిన కాళహస్తి శిరీష్ కుమార్ (36) షాది కం.. మ్యాట్రిమోనీ వెబ్‌సైట్ ద్వారా కర్ణమామిడి గ్రామానికి చెందిన రాంపెల్లి రజిత మహిళతో పరిచయం చేసుకున్నాడు. తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఈనెల 1న శిరీష్ కుమార్ తన మోటార్‌సైకిల్‌పై కర్ణమామిడి గ్రామంలోని రజిత ఇంటికి వచ్చాడు. పెళ్లి కోసం బంగారం కొనిపిస్తానని చెప్పి, రజితను తన బైక్‌పై మంచిర్యాలలోని ఒక బంగారు దుకాణానికి తీసుకెళ్లాడు. అక్కడ మాట్లాడిన అనంతరం తిరిగి రజితను కర్ణమామిడికి తీసుకువస్తుండగా, మార్గమధ్యంలో గుడిపేట ఫిష్ మార్కెట్ దాటిన తర్వాత సాయంత్రం సమయంలో మహారాజ్ ఫ్యామిలీ ధాబా సమీపానికి చేరుకున్నారు. ఆ సమయంలో శిరీష్ కుమార్ తన బైక్‌ను జాతీయ రహదారి పక్కన ఆపి, రజిత మెడలో ఉన్న బంగారు గొలుసు బరువు చూస్తానని చెప్పి ఇవ్వమన్నాడు. రజిత తన గొలుసును ఇవ్వగానే, శిరీష్ కుమార్ ఆమెను పక్కకు నెట్టి, బంగారు గొలుసుతో పాటు తన బైక్‌పై అక్కడి నుండి హైదరాబాద్ వైపు పరారయ్యాడు. మంగళవారం హాజీపూర్ పోలీసులు కాళహస్తి శిరీష్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి కారు, బైక్‌ను స్వాధీనం చేసుకొని, నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. గతంలో కూడా ప్రకాశం జిల్లాలో మూడు బైక్ దొంగతనాల కేసుల్లో జైలుకు వెళ్లినట్లు గుర్తించారు. అదేవిధంగా, మ్యాట్రిమోని సైట్ ద్వారా తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఒక ఒంటరి మహిళతో పరిచయం ఏర్పరుచుకొని, ఆమెను పెళ్లి చేసుకుని రూ.3 లక్షలు తీసుకొని పరారైన ఘటనలో కూడా అతనిపై కేసు నమోదై, ఆ కేసులో కోర్టుకు హాజరవుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. వివాహ సంబంధ వెబ్‌సైట్ల ద్వారా పరిచయాలు ఏర్పరుచుకునే సమయంలో, సంబంధిత వ్యక్తులు ఇచ్చిన వివరాలను పూర్తిగా ధృవీకరించిన అనంతరమే వివాహ నిర్ణయాలకు వెళ్లాలని ఎస్సై సూచించారు. ఈ కేసులో నిందితుడిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన హాజీపూర్ ఎస్ఐ డి. కిరణ్ కుమార్, కానిస్టేబుళ్లు బి. తిరుపతి, జి. సత్యనారాయణ, జి. చంద్రశేఖర్, పి. రాజేందర్‌లను ఉన్నతాధికారులు అభినందించారు.

## ప్రశాంతంగా పాలిసెట్ పరీక్ష



**మంచిర్యాల, మే 13(నినాదం):** మంచిర్యాల జిల్లాలో బుధవారం నిర్వహించిన పాలిసెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మంచిర్యాల జిల్లా పాలిసెట్ కో -- ఆర్డినేటర్, సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డిసీల్ కుమార్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2364 మంది విద్యార్థులకు గాను 2206 మంది ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. 159 మంది గైర్హాజరు అయినట్లు ప్రకటించారు. ఈ ప్రవేశ పరీక్షా నిర్వహణకు సహకరించిన శ్రీరాంపూర్ ఏరియా జీఎం శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బెల్లంపల్లి ప్రత్యేక పరిశీలకులు(లెక్చరర్ , బెల్లంపల్లి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్) రాందాసు , ఏసీపీ ప్రకాష్ గారికి మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్లకు , పరీక్ష నిర్వహణ సిబ్బందికి , రెవెన్యూ , పోలీస్, ఆర్టీసీ, విద్యా, ఆరోగ్య, విద్యుత్ ఇతర శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం అయిందని పేర్కొన్నారు.

## ధాన్యం తరలింపును వేగవంతం చేయాలి

### కొనుగోలు కేంద్రాల్లో నిల్వలు లేకుండా చర్యలు

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




**నిర్మల్ ప్రతినిధి, మే 13 (నినాదం ):**

మొక్కజొన్న, వరి ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆయన ధాన్యం గోదాములకు తరలింపు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతశీ చేయాలనీ ఆదేశించారు. ఇప్పటికే టోల్ ప్లాజాలు, చెక్‌పోస్టుల వద్ద ఖాళీ లారీలను గుర్తించి ధాన్యం తరలింపునకు వినియోగిస్తున్నామని తెలిపారు. అవసరానికి అనుగుణంగా మరిన్ని లారీలు సమకూర్చుకోవాలని సూచించారు. లారీలు సమకూర్చే ప్రాంతాలు, అన్‌లోడింగ్ కేంద్రాల వద్ద రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ తదితర శాఖల సిబ్బందిని షిఫ్టుల వారీగా నియమించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యం సంచులు నిల్వ ఉండకూడదని స్పష్టం చేశారు. అవసరమైతే స్థానిక కూలీలను హమాలీలుగా నియమించుకోవాలని తెలిపారు. 25 నుంచి 30 కిలోమీటర్ల పరిధిలో అన్‌లోడింగ్ పాయింట్లు ఉన్న కేంద్రాల నుంచి ట్రాక్టర్ల ద్వారా ధాన్యం రవాణా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ గోదాములతో పాటు ప్రైవేట్ గోదాములు, రైతు వేదికలు తదితర ప్రాంతాల్లో కూడా ధాన్యం నిల్వ చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వరి, మొక్కజొన్న ధాన్యం తరలింపు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేందుకు పోలీస్ శాఖ నుంచి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. చెక్‌పోస్టులు, టోల్‌ప్లాజాలు, ఇతర తనిఖీ కేంద్రాల్లో తగిన పోలీసు సిబ్బందిని నియమిస్తామని చెప్పారు. రైతుల నుంచి ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, భైంసా సబ్‌కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఎస్పీ శ్రీనివాస్, పౌర సరఫరాల అధికారులు, మేనేజర్లు రాజేందర్, సుధాకర్, డీఎం మార్క్‌ఫెడ్ మహేష్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మొక్కజొన్న బుట్టలతో

## కేదార్నాథ్ ఆలయ నమూనా నిర్మాణం







**నిర్మల్ ప్రతినిధి, భైంసా : మే 13 (నినాదం ):**

భైంసా మండలం లోని మాటేగాం గ్రామ సమీపంలో బేయర్ కంపెనీ మొక్క జొన్నబుట్ట ల తో కేదార్ నాథ్ నమూనా ఆలయాన్ని నిర్మించి, వారం రోజుల పాటు భక్తుల సందర్శన కోసం ఉంచారు.. బుధవారం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ హాజరై ఆలయం లో పూజలు నిర్వహించారు. కంపెనీ వారు వినూత్న రీతిలో ప్రదర్శన చేపట్టడం అభినందనీయమన్నారు. మరింత నూతన వంగడాలను కంపెనీలు సృష్టించి అధిక దిగుబడి సాధించేలా పాటుపడాలని సూచించారు. కంపెనీ ప్రతినిధులు రైతులకు అవగాహన కల్పించి, రైతు లాభం పొందేలా చూడాలన్నారు. బేయర్ కంపెనీ డి కోల్డ్ మొక్కజొన్న 9217 రకం బాగుందన్నారు. కాలానికి అనుగుణంగా పంటలను వేస్తూ రైతులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నమూనా ఆలయాన్ని సందర్శించడానికి వచ్చిన ఎమ్మెల్యేకి స్వాగతించి, శాలువాతో సన్మానించారు. అదేవిధంగా ఈ సందర్శన క్షేత్రాన్ని చూడడానికి పెద్ద మొత్తంలో ప్రజలు తరలివస్తున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రూ.20 లక్షలతో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ



**నిర్మల్ ప్రతినిధి, నర్సాపూర్: మే 13 (నినాదం):**

నర్సాపూర్ మండల కేంద్రంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పర్యటించారు. ముందుగా గ్రామంలో రూ. 20 లక్షలతో ్రాంజ హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండలానికి చెందిన 49 లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెళ్లైన ఆడ బిడ్డలకు లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామంటూ ఎన్నికల్లో బూటకపు హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, బిజెపి మండల అధ్యక్షులు బర్కుంట నరేందర్ సర్పంచ్ ప్రవీణ్ పటేల్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, అర్జున్ సింగ్,దత్తూరం, రాజేందర్, సుధాకర్, హరిలాల్, సాయికృష్ణ, చిన్ని, విజయ్ లు పాల్గొన్నారు..

## సొంతింటి కల సాకారమే లక్ష్యం




**మంచిర్యాల, మే 13(నినాదం):** పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ మధుకర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేసుకున్న పలువురు లబ్దిదారుల గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా మేయర్ గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం గౌరవ మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆశీస్సులతో మంచిర్యాల నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇళ్లు త్వరిత గతిన పూర్తవుతున్నాయనీఈ రోజు ఇంత పెద్ద ఎత్తున జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో 100 శాతం అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. సొంత ఇళ్లు లభించడంతో లబ్దిదారులు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య గార్లు,స్థానిక కార్పొరేటర్లు రాచకొండ గోపాల్ రావు గారు,లగిసెట్టి రాజయ్య గారు,బియ్యాల త్రివేణి గార్లు, పుదరి సునీత ప్రభాకర్ గార్లు, కర్రె శ్రీనివాస్ గారు,బండారి సుధాకర్ గారు,ఆయా డివిజన్ల వార్డ్ ఆఫీసర్లు,స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి




**మంచిర్యాల, మే 13 (నినాదం):** న్యూరో , ఫిట్స్ సమస్యల పట్ల ప్రజలు నిర్లక్ష్యం చేయరాదని న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సాయి సతీష్ సూచించారు. సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాలలోని ఓ ప్రముఖ హోటల్‌లో న్యూరో, ఫిట్స్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి సతీష్ మాట్లాడుతూ ప్రతిరోజు వ్యాయామం తప్పనిసరిగా చేయాలని సూచించారు. మానసిక ఒత్తిడి, నిద్రలేమి, ఆహారపు అలవాట్ల కారణంగా న్యూరో సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. తలనొప్పి, మతిమరుపు, చేతులు, కాళ్లలో బలహీనత, తల తిరగడం, అకస్మాత్తుగా స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఫిట్స్ సమస్య వచ్చినప్పుడు భయపడకుండా వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదిస్తే థ్రాంబోలైసిస్ ప్రక్రియను స్ట్రోక్ సంభవించిన 4.5 గంటలలోపు తప్పనిసరిగా నిర్వహించాలని ఆధునిక వైద్య విధానాలతో మెరుగైన చికిత్స అందుబాటులో ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ ఫిట్స్‌ను మూఢనమ్మకాలతో అనుసంధానం చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని తెలిపారు. వైద్య పరీక్షల ద్వారా వ్యాధిని గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడితే సాధారణ జీవితం గడపవచ్చన్నారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ఎవరికైనా న్యూరో సమస్యలు వచ్చే అవకాశం ఉందని, ఆరోగ్యంపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స ఎలా చేయాలి, ఫిట్స్ వచ్చిన వ్యక్తిని ఎలా సంరక్షించాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి వంటి అంశాలపై వైద్యులు వివరించారు. ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా తీవ్రమైన సమస్యలను ముందుగానే గుర్తించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంకం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సహకరించాలి




**మంచిర్యాల, మే 13 (నినాదం):**

పాఠశాలల అభివృ ద్ధిలో ప్రజా ప్రతిని ధుల పాత్ర అత్యంత కీలకం అని మంచి ర్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రయ్య ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమైనదని మంచిర్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు పాలనాధికారి పి. చంద్రయ్య ఐఏఎస్ తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యాశాఖ వారోత్సవాల నిర్వహణ లో భాగంగా బుధవారం మంచిర్యాల నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్స్ మరియు సర్పంచులకు నిర్వహించిన ఒక్కరోజు వర్క్ షాప్ లో ముఖ్యఅతిథిగా పాల్గొని వారు ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థు లు ఉంటారని, వారు నాణ్యమైన విద్య పొందేలా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు సామాజిక ఆస్తులని , ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని, ప్రభుత్వ పాఠశాలలను ప్రజా ప్రతినిధులు తరచుగా సందర్శించి వాటి నిర్వహణ మెరుగుపడడానికి తగు సూచనలు సలహాలు, సహాయం అందించాలని తెలియజేశారు.